RNI-TELTEL/2017/72695

4 నవంబర్ 2022

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :246

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను...

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167

## ఫాంహౌస్ ఫైల్స్

# సీబీఐ, ఈడీకి పంపినం

- తెలంగాణ తర్వాత వెంటనే ఆంధ్రలో ప్రభుత్వాన్ని కూలగొడతామని చెప్పారు: సీఎం కేసీఆర్
- ఇప్పుడో వీడియో చూపిస్తాం... ఎవరూ ఊహించని విధంగా ఉంటుంది: సీఎం కేసీఆర్
- ముగిసిన మునుగోడు ఉప ఎన్నిక
- సీఎం కేసీఆర్ ప్రెస్ మీట్
- ఇవాళ చాలా బాధతో మాట్లాడుతున్నానని వెల్లడి
- అందరికీ తెలియాలనే వీడియో విడుదల చేస్తున్నామని వివరణ
- బీజేపీ నేతలపై నిప్పులు చెరిగిన సీఎం
- తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని వెల్లడి
- అవి ఆషామాషీ ఆధారాలు కావని వ్యాఖ్యలు






**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారానికి సంబంధించి తెలంగాణ సీఎం కేసీఆర్ నేడు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలను ప్రలో భపెట్టేందుకు ప్రయత్నించడంపై తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, అవి ఆషామాషీ ఆధారాలు కాదని అన్నారు. ఈ తంతు చాలా రోజులుగా జరుగుతోందని తెలిపారు. తన ప్రభుత్వాన్ని కూలగొడతామని చెబుతుంటే ఊరుకుని మౌనంగా ఉండాలా? అని ప్రశ్నించారు. "గత నెలలో ఇక్కడకు రామచంద్రభారతి అనే ఒకాయన వచ్చాడు. అనేక ప్ర యత్నాలు చేసి మా తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని కలిశాడు. వారు ఏం ప్లాన్ చేయాలనుకుంటున్నారో అర్థమయ్యాక రోహిత్ రెడ్డి ఆ విషయం మాకు చెప్పాడు. దాంతో మేం హెూం మంత్రికి ఫిర్యాదు చేశాం. దీనిపై సమగ్ర విచారణ జరగాలని కోరుకున్నాం. ఆ వీడియో చాలా పెద్దది... మూడు గంటల నిడివితో ఉంది. కోర్టుల సౌకర్యం

వివరాలు 2లో..



## కేసీఆర్ చెప్పేవన్నీ

# అబద్ధాలే

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రెస్ మీట్ లో సీఎం కేసీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలేనని కేం ద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మె ల్యేల కొనుగోలు ఉదంతంలో అమిత్ షా, నడ్డా, సంతోష్ ల పాత్ర ఉందం టూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యల్ని కిషన్ రెడ్డి ఖండించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోతోందని, ఆ అసహనం తోనే కేసీఆర్ ఏవేవో మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. కిరాయి ఆర్టిస్టులతో వీడియో తీయించి.. అదే నిజమని నమ్మించడా నికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని, అయి తే ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ విడుదల చేసిన వీడియోలోని వ్యక్తులకు తమ

వివరాలు 2లో..




## మునుగోడులో టీఆర్ఎస్ దే విజయం..

# ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి

- ముగిసిన మునుగోడు పోలింగ్
- ఎగ్జిట్ పోల్ ఫలితాలను వెల్లడించిన 2 సంస్థలు
- తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక పోల్స్ లో టీఆర్ఎస్ కు 40.9 శాతం ఓట్లు
- త్రిశూల్ సర్వేలో టీఆర్ఎస్ కు 47 శాతం ఓట్లు రావచ్చని అంచనా

వివరాలు 2లో..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో సర్వత్రా ఆసక్తి రేకెత్తించిన మునుగోడు ఉప ఎన్నికల పోలింగ్ గురువారం సాయంత్రంతో ముగిసింది. సాయంత్రం 5 గం టల వరకు 77.55 శాతం పోలింగ్ నమోదుకాగా... పోలింగ్ గడువు ముగిసే సమయానికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఉన్న నేపథ్యంలో పోలింగ్ శాతం మరింతగా పెరిగే అవకాశాలున్నాయి. పోలింగ్ గడువు ముగిసిన తర్వాత మునుగోడు ఎన్నికల ఫలితాలపై పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్ ఫలితాలను వెల్లడించాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో అధికార టీఆర్ఎస్ పార్టీకే విజయం దక్కుతుందని తేల్చేశాయి. తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక నిర్వహించిన ఎగ్జిట్ పోల్ లో అధికార టీఆర్ఎస్ 40.9 శాతం ఓట్లతో విజయం సాధిస్తుందని తేలింది. అదే సమయంలో

# మునుగోడులో 93శాతం పోలింగ్

## పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల బారులు

- గత ఎన్నికలతో పోల్చితే 1.69శాతం పెరిగిన పోలింగ్
- స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం
- డబ్బుల కోసం పలుచోట్ల నేతలను నిలదీసిన ఓటర్లు
- పోలింగ్‌ను పర్యవేక్షించిన అధికారులు

వివరాలు 2లో..



## ఇంత దుర్మార్గమైన పోలీసులను

# ఇంతవరకు చూడలే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికలో మెజారిటీ తగ్గొచ్చేమో గానీ గెలుపు మాత్రం తనదేనని బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం మునుగోడు క్యాంప్ ఆఫీస్ లో

వివరాలు 2లో..

## పోలింగ్ రోజూ మునుగోడులో కేఏ పాల్ హంగామా

- ఉదయం నుంచి ప్రతి పోలింగ్ స్టేషన్ కు వెళ్తున్న పాల్
- ఓ పోలింగ్ బూత్ ను చూసొచ్చి బయటకు పరుగెత్తుకొచ్చిన వైనం
- ఎన్నికల్లో పాల్ కు ఉంగరం గుర్తు కేటాయింపు
- రెండు చేతులకు ఉంగరాలు పెట్టుకున్న కేఏ పాల్

వివరాలు 2లో..



## రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే

# కాబోతున్నారు...

- మునుగోడు ఎన్నికలపై మీడియా సమావేశాన్ని నిర్వహించిన బండి సంజయ్
- ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని ధీమా
- మునుగోడులో కేసీఆర్ రూ.1,000 కోట్లు ఖర్చు చేశారని ఆరోపణ
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేసీఆర్ జేబు మనిషిగా పనిచేశారని ధ్వజం

వివరాలు 2లో..



## అవినీతి పరులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు



- ఎంతటి శక్తిమంతులైనా సరే చర్యలకు వెనుకాడొద్దన్న ప్రధాని
- ఈ విషయంలో భయపడకుండా దృఢంగా ఉండాలని సూచన
- అవినీతి పరులు కీర్తింప బడడంపై విచారం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ప్రధాని మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన విజిలెన్స్ వీక్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అవినీతి, అవినీతి పరులకు

వివరాలు 2లో..

# బీజేపీ ఆర్ఎస్ఎస్ సంస్థగా మారింది

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ పార్టీ ఆర్ఎస్ఎస్ సంస్థగా మారిందని.. రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోడీ.. నోట్ల రద్దు తెచ్చి నిరుద్యోగ సమస్య సృష్టించారని ఆయన విమర్శించారు. నోట్ల రద్దు కారణంగా రెండు లక్షల మంది ఉద్యోగాలు పోతే.. జీఎస్టీతో నాలుగున్నర లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు. చిన్న తరహా పరిశ్రమలను.. ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నారని ఆయన మండిపడ్డారు.

వివరాలు 2లో..



## మునుగోడులో ఓటమి తప్పదని కేసీఆర్‌కు అర్థమైంది

- ప్రధాని గురించి మాట్లాడినంత మాత్రాన దేశ్ కి నేత కారు
- కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎందుకు అడ్డుకున్నావు ?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికలో ఓటమి తప్పదని కేసీఆర్ కు అర్థమైందని, అందుకే విలేఖర్ల సమావేశంలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విమర్శించా రు. ముఖ్యమంత్రి కేసీఆర్ విలేకరుల సమావేశం పెట్టి చేసిన వ్యాఖ్యలపై డీకే అరుణ స్పందించారు. అసలు కేసీఆర్

వివరాలు 2లో..



## మునుగోడులో టీఆర్ఎస్ దే విజయం.. ఎగ్జిట్ పోల్స్ లో వెల్లడి

-మొదటి పేజీ తరువాయి

బీజేపీకి 31 శాతం ఓట్లు, కాంగ్రెస్ కు 23 శాతం ఓట్లు, బీఎస్పీకి 3.2 శాతం ఓట్లు, ఇతరులకు 1.9 శాతం ఓట్లు వచ్చాయి. ఇక త్రిశూల్ సంస్థ విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ లో అధికార టీఆర్ఎస్ కు ఏకంగా 47 శాతం ఓట్లు రాగా... బీజేపీకి 31 శాతం ఓట్లు, కాంగ్రెస్ కు 18 శాతం ఓట్లు, ఇతరులకు 4 శాతం ఓట్లు రానున్నట్లు తేలింది.

## రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే కాబోతున్నారు...

-మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్ :** మునుగోడు ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే బీజేపీ తెలం గాణ అధ్యక్షుడు బండి సంజయ్ హైదరాబాద్ లోని పార్టీ కార్యాల యంలో మీడియా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే కాబోతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా ము నుగోడు ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ ఖతం అయినట్టేనని కూడా ఆయన అన్నారు. ఒక్క మునుగోడు ఉప ఎన్నిక కోసమే సీఎం కేసీఆర్ రూ.1,000 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఒక గ్రామంలో ఒక్కో ఓటుకు రూ.40 వేల నుంచి రూ.50 వేల దాకా ఇచ్చారని ఆయన ఆరోపిం చారు. మునుగోడు ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచే టీఆర్ఎస్ తన మంత్రివర్గాన్ని అక్కడే తిష్ట వేయించిందని సంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేసీఆర్ జేబు మనిషిగా పనిచేశారని కూడా ఆయన ఆరోపించారు. టీఆర్ఎస్ అక్రమాలపై పక్కా ఫిర్యాదులతో కంప్లెయింట్ చేసినా సీఈఓ పట్టించుకోలేదన్నారు. గులాబీ నేతలకు, ప్రగతి భవన్ కు పోలీస్ కమిషనర్, ఎస్పీలు గులాం గిరీ చేశారని ఆయన ఆరోపించారు.

## బీజేపీ ఆర్ఎస్ఎస్ సంస్థగా మారింది

-మొదటి పేజీ తరువాయి

టీఆర్ఎస్ పార్టీ పైనా ఆయన విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ప్రభుత్వ విద్యాలయాలను ప్రైవేటీకరణ చేస్తూ.. విద్యార్థులకు సరైన సౌకర్యాలు అందించడం లేదన్నారు. లక్షల రూపాయలతో ఇంజనీరింగ్ చదివితే.. చివరికి కూలి పని చేయాల్సి వస్తోందన్నారు. రోజు ధరణి పోర్టల్ చూసే వ్యక్తికి యువతకు ఉద్యోగాలు ఇవ్వాలన్న శ్రద్ధ లేదన్నారు. కమిషన్ కోసమే ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్నారని రాహుల్ విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ రైతు వ్యతిరేక చట్టాలు తెస్తే.. కేసీఆర్ దానికి మద్దతు తెలిపాడని ఆరోపించారు.

## అవినీతి పరులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు

-మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకంగా వ్యవహరించే విషయంలో ఏజెన్సీలు, అధికారులు భయపడాల్సిన అవసరం కానీ, రక్షణాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం కానీ లేవన్నారు. అవినీతి పరులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోకూడదన్నారు. అటువంటి వారికి రాజకీయ, సామాజిక రక్షణ కూడా లభించకూడదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "అవినీతి అన్నది ఓ దెయ్యం. దానికి దూరంగా ఉండాలి. గత ఎనిమిదేళ్ల నుంచి వ్యవస్థను మార్చేందుకు కృషి చేస్తున్నాం. చాలా సందర్భాల్లో అవినీతికి పాల్పడిన వారు, అభియోగాలు రుజువై జైలుకు వెళ్లొచ్చినా కానీ కీర్తింపబడుతున్నారు. భారత సమాజానికి ఇదేమీ మంచి పరిస్థితి కాదు. నేడు కూడా అవినీతిపరులను సమర్థిస్తూ కొందరు మాట్లాడుతున్నారు. సమాజం పట్ల వారికున్న బాధ్యత, కర్తవ్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అవినీతి పరులు ఎంతటి శక్తిమంతులైనా, వారిపై చర్యలు తీసుకునే విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగిపోకుండా, దృఢంగా వ్యవహరించాలని దర్యాప్తు ఏజెన్సీలకు ప్రధాని సూచించారు. అవినీతి పరులు తప్పించుకోకుండా చూడాలని కోరారు.

## కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలే

పార్టీకి ఎలాంటి సంబంధంలేదని ఆయన తేల్చి చెప్పారు.
ఈ మధ్య కాలంలో కేసీఆర్ నోరు తెరిస్తే జాతీయ రాజకీయాలు గురించి మాట్లాడుతున్నారని, ముందు రాష్ట్రాన్ని బాగు చేసి దేశం గురించి తర్వాత ఆలోచించాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కేసీఆర్.. దేశంలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## మునుగోడులో ఓటమి తప్పదని కేసీఆర్‌కు అర్థమైంది

-మొదటి పేజీ తరువాయి

చెప్తున్న ఆ ముగ్గురు నిందితులకు బీజేపీకి ఏమి సంబంధమని ప్రశ్నించారు. వీడియో చేయడానికి చాలా కష్ట పడ్డాం అని ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని.. కేసీఆర్ తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.

**ముగ్గురు ఎమ్మెల్యేలను కొన్నది ఎవరు ?**

నలుగురులో ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ టిక్కెట్ పై పోటీ చేసి గెలిచారని.. ఆ ముగ్గురు ఎమ్మెల్యే లను కొన్నది ఎవరు? అని డీకే అరుణ ప్రశ్నించారు. దేశ ప్రధాన మంత్రి గురించి మాట్లాడినంత మాత్రాన దేశ్ కి నేత కాలేరని అన్నారు. కేసులపై భయంలేనప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎందుకు అడ్డుకున్నావని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని తరిమికొడతారని డీకే అరుణ జోస్యం చెప్పారు.

## ఇంత దుర్మార్గమైన పోలీసులను ఇంతవరకు చూడలే

-మొదటి పేజీ తరువాయి

ఆయన మాట్లాడారు. తనను ఓడించడానికి నెల రోజుల పాటు కేసీఆర్ ఎన్ని కుట్రలు చేయాలో అన్ని చేశారని ఆరోపించారు. మునుగోడులో100 మంది ఎమ్మెల్యేలను మోహరించి డబ్బు, మద్యం పంచారని మండిపడ్డారు. వాళ్లకు తోడు రాష్ట్ర అధికార యంత్రాంగం మొత్తం కేసీఆర్ కు సహకరించిందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. పోలీసులు కేసీఆర్ కు అమ్ముడు పోయారని, ఇంత దుర్మార్గమైన పోలీసులను తానింత వరకు చూడలేదని తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేశారని, పోలీసులు తమ యూనిఫాం తీసేసి టీఆర్ఎస్ కండువాలు వేసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజల దృష్టిని మరల్చడానికే ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామా**

ప్రజల దృష్టిని మరల్చేందుకే ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామాను కేసీఆర్ తెర మీదకు తెచ్చారని రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. ఆల్రెడీ అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఆడిన ఫాంహౌజ్ డ్రామా ప్రజలకు అర్థమైందని చెప్పారు. ప్రజలకు ఏం చేశారో చెప్పడానికి కేసీఆర్ వద్ద ఏం లేకే ఈ డ్రామా ఆడారని స్పష్టం చేశారు. ఓట్లు కొల్లగొట్టేందుకు ఓటర్లకు విపరీతంగా మద్యం తాగించి.. వాళ్ల ప్రాణాలతో ఆడుకున్నారని ఫైర్ అయ్యారు. తన గెలుపు కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. 6వ తేదీన వచ్చే ఫలితాల్లో తాను విజయం సాధించబోతున్నానని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# మునుగోడులో 93శాతం పోలింగ్

**నల్లగొండ :**దేశ వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మునుగోడు ఉప ఎన్నిక గురువారం కొన్ని చిన్న చిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుంచే పోలింగ్ ప్రారంభం కాగా, డబ్బు పంపిణీ ఉంటుందని భావించిన ఓటర్లు ఓటింగ్‌కు కొన్ని గంటలపాటు దూరంగా ఉన్నారు. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. ఈవీఎంలు మొరాయించడంతో మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో రాత్రి 9గంటల వరకు, మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో రాత్రి 9.40గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మొత్తంగా ఉప ఎన్నికలో 93శాతం పోలింగ్ నమోదైంది. 2018 సాధారణ ఎన్నికల్లో మునుగోడులో 91.31శాతం పోలింగ్ నమోదు కాగా, దీంతో పోల్చితే ప్రస్తుత ఉప ఎన్నికలో 1.69శాతం పోలింగ్ పెరిగింది. తీవ్ర ఉత్కంఠ నడుమ మునుగోడు ఉపఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో మొత్తం 2,41,805 ఓట్లు ఉండగా, 2,24,878 పోలయ్యాయి. 93శాతం పోలింగ్ నమోదైంది. ఓటుకు భారీగా రేటు ఉంటుందన్న ప్రచారం జరగడంతో ఓటర్లంతా పెద్దమొత్తంలో ఆశించారు. ప్రతీ ఇంటికి కనీసంగా రూ.50వేల నగదు, ఓటుకు రూ.10వేలు తక్కువ కాకుండా అందుతాయన్న ప్రచారంతో ఈ మొత్తం కోసం ఓటర్లంతా చివరి వరకు ఎదురుచూశారు. ముంబై ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు సైతం ఓటు వేసేందుకు తరలివచ్చారు. అనుకున్న మొత్తం అందకపోవడంతో తొలుత ఓటు వేసేందుకు నిరాకరించగా, నాయకులు సముదాయించడంతో చివరికి నిరాశగానే ఓటేశారు. నియోజకవర్గంలో 2,41,805మంది ఓటర్లు ఉండగా, ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. 9గంటలకల్లా కేవలం 27,200 మంది (11.2శాతం) మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నా రు. ఆ తర్వాత ఉదయం 11గంటలకల్లా ఆ సంఖ్య 62,386 (25.8శాతం) నమోదైంది. ఉదయం 9గంటల నుంచి 11గంటల మధ్య కేవలం 35,186మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. 1గంటకు 99,780మంది (41.3శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. 11గంటల నుంచి 1గంట మధ్య 37వేల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 3గంటల సమయానికి 1,44,878మంది (59.25శాతం)ఓటేశారు. 1గంట నుంచి 3గంటల మధ్యకాలంలో 45,093మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 5గంటల సమయానికి 1,87,527 ఓట్లు (77.55శాతానికి) నమోదయ్యాయి. అంటే 3-5గంటల మధ్య 42,649మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ పూర్తయ్యే సమయానికి 93శాతంతో 2,24,878 ఓట్లు పోలయ్యాయని ఆర్వో రోహిత్‌సింగ్ ప్రకటించారు. 2018 సాధారణ ఎన్నికల్లో పోలింగ్ 91.31శాతం నమోదుకాగా, దీంతో పోల్చితే ప్రస్తుత మునుగోడు ఉప ఎన్నికలో 1.69శాతం పోలింగ్ పెరిగింది.

ఇదిలా ఉండగా, అనుకున్న మొత్తంలో డబ్బు అందకపోవడంతో ఓటర్లు స్థానిక నాయకులను నిలదీశారు. మునుగోడు మండలం ఊకొండిలో బీజేపీకి చెందిన సర్పంచ్‌ను మహిళలు, గ్రామస్థులు డబ్బు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. మర్రిగూడ మండలకేంద్రంలో బీజేపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. స్థానికేతరులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని బీజేపీ ఆందోళనకు దిగగా, వారిని పోలీసులు వాహనాల్లో తరలిస్తుండగా బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్‌చేశారు. మర్రిగూడ మండలంలోని శివన్నగూడ, సరంపేట గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వచ్చిన బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని టీఆర్ఎస్ కార్యకర్తలు ఎందుకు వచ్చావంటూ నిలదీయడంతో కొంత తోపులాట జరిగింది. ఆందోళనకారులను డీఎస్పీ ప్రసాద్ చెదరగొట్టారు.

**కేటీఆర్ ఫోన్‌తో పోలింగ్‌కు..**

**గట్టుప్పల:** మండలంలోని అంతంపేట గ్రామ ఆవాసం రంగంతండా గ్రామస్థులు తమ గ్రామసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి నిరసనగా ఎన్నికలను బహిష్కరించారు. గ్రామానికి చెందిన 320 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఎవ్వరూ పోలింగ్‌లో పాల్గొనలేదు. దీంతో టీఆర్ఎస్ నాయకులు చొరవ తీసుకుని జిల్లా నాయకులు, మండల ఇన్‌చార్జిలు ద్వారా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించి గ్రామంలోని టీఆర్ఎస్ నాయకుడికి ఫోన్ చేసి మాట్లాడారు. గ్రామస్థులు అందరు వినేలా స్పీకర్ పెట్టడంతో కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల అనంతరం తప్పకుండా తండాకు రోడ్లతో పాటు అన్ని మౌలికవసతుల ఏర్పాటు, రంగంతండా, హజ్నాతండా రెండుతండాలను కలిపి ఒక గ్రామపంచాయతీగా ఏర్పాటుచేయాలని గ్రామస్థులు కోరడంతో తప్పకుండా చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు ఆందోళన విరమించి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే మంత్రి కేటీఆర్‌పై ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమించారని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

**అసత్య ప్రచారంపై కోర్టుకు వెళ్తా**

తాను గెలుపు దిశగా ఉన్న సమయంలో తన మనోధైర్యాన్ని దెబ్బతీసేలా కొందరు కుట్ర పన్నారని, తనపై అసత్య ప్రచారం చేసిన వారిపై కోర్టుకు వెళ్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అన్నారు. మండలంలోని ఇడికుడ గ్రామంలో 172 బూత్‌లో ఆమె తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీఆర్ఎస్, బీజేపీలు వాతావరణాన్ని ఉద్రిక్తం చేసేందుకు యత్నించాయన్నారు. స్థానికేతరులు గ్రామాల్లో తిరగడంపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. డబ్బు పంచే విషయాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లానని ఆమె తెలిపారు.

**అభ్యర్థుల సందర్శన**

మునుగోడులో పోలింగ్ కేంద్రాలను బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి, స్వతంత్ర అభ్యర్థి కేఏ పాల్‌లు వేర్వేరుగా సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఓటింగ్ సరళిని తమ పార్టీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు దండం పెట్టుకుంటూ వెళ్లారు.

**పోలింగ్ ప్రశాంతంగా సాగేలా**

మునుగోడు నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా సాగేలా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రెమా రాజేశ్వరీ తెలిపారు. మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌ను దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొన్నిచోట్ల తప్ప పోలింగ్ ప్రశాంతంగా సాగిందన్నారు. నియోజవర్గంలో అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు తప్ప ఎలాంటి ఏవిధమైన మేజర్ సంఘటనలు జరగలేదని ఆమె అన్నారు. మునుగోడు, పలివెల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రెమారాజేశ్వరీ సందర్శించారు. ఆయా కేంద్రాల్లోని ఏర్పాట్లను, బందోబస్తును పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. చౌటుప్పల్ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను రాచకొండ సీపీ మహేష‌భగవత్ సందర్శించారు. జిల్లా ఎన్నికల అధికారి వినయ్‌కృష్ణారెడ్డి కొయ్యలగూడెం కేంద్రాన్ని సందర్శించారు.

**మర్రిగూడలో లాఠీచార్జ్**

**మర్రిగూడ:** మర్రిగూడ మండలకేంద్రంలో బీజేపీ, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. స్థానికేతరులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆందోళనకు దిగారు. డబ్బులు పంచుతున్న వారిని పట్టిస్తున్నా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. డబ్బులు పంచుతున్న వారిని వదిలేసి బీజేపీ నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ నాయకులను వాహనాల్లో తరలిస్తుండగా మర్రిగూడ బస్టాండ్ వద్ద బీజేపీ కార్యకర్తలు పోలీసుల వాహనాలను అడ్డుకుని నిలదీశారు. సుమారు గంట వరకు పోలీసులకు, బీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్ చేశారు. దీంతో మండల కేంద్రానికి చెందిన గొట్టిముక్కల దేవేందర్, పందుల అంజి, పొనుగోటి దామోదర్, శివకుమార్ యువకులకు తీవ్ర గాయాలయ్యారు. లాఠీచార్జ్ విషయం తెలుసుకున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీఐ విఠల్‌రెడ్డి బీజేపీ ఆందోళన చేస్తున్న సంఘటనాస్థలానికి చేరుకుని వారికి నచ్చజెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకుని ప్రశాంత వాతావరణం ఉండేలా ఏర్పాటుచేశారు.

**అవీ.. ఇవీ**

మర్రిగూడ మండలం వెంకెపల్లి గ్రామంలో ఈవీఎంలను క్రమపద్ధతిలో పెట్టడంలో నిర్లక్ష్యం చేశారు. మూడో స్థానంలో మొదటిది, మొదటి స్థానంలో రెండోది, రెండో స్థానంలో మూడో ఈవీఎం ఉంచడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. గమనించిన ఓటర్లు అధికారులకు తెలపడంతో పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో వాటిని సరిచేశారు. రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 10మంది ఓటర్ల పేర్లు మర్రిగూడ జాబితాలోకి వెళ్లాయి. దీంతో వారు అక్కడికి వెళ్లినా ఏజెంట్లు వారిని గుర్తించలేమని అనడంతో అధికారులు ఓట్లు వేయనివ్వలేదు. మండల కేంద్రంలోని ఓ బూత్‌లో ఈవీఎంలు మూడుసార్లు నొక్కినప్పటికీ శబ్ధం రాకపోవడంతో ఓటర్లు ఆందోళన చెందారు. హైదరాబాద్ నుంచి వచ్చిన కొంతమంది ఓటర్లు తమకు డబ్బులు ఇవ్వలేదని టీఆర్ఎస్, బీజేపీ నాయకులను నిలదీశారు.

. చౌటుప్పల్‌టౌన్, రూరల్ మండలం చిన్నకొండూరులో 10గంటల సమయంలో 20నిమిషాల సేపు ఈవీఎంలు మొరాయించాయి. పెద్దకొండూర్‌లో పోలీసులు బీజేపీ నాయకులను పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతించి తమను మాత్రం బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పంతంగిలో స్థానికేతర టీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ హుజూర్‌నగర్‌కు చెందిన నాయకులపై బీజేపీ కార్యకర్తలు దాడిచేసి పోలీసులకు అప్పగించారు. అంకిరెడ్డిగూడెంలో టీఆర్ఎస్ నాయకుడు ఒకరు డబ్బులు పంచుతుండగా బీజేపీ నాయకులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఆరెగూడెంలో స్థానికేతర ఆర్ఎస్ఎస్ కార్యకర్త సర్వే పేరుతో బీజేపీ అనుకూల ప్రచారం చేస్తున్నారని ఆ వ్యక్తిని స్థానికులు పోలీసులకు అప్పగించారు. చౌటుప్పల్ పట్టణంలో బంగారిగడ్డ పోలింగ్ కేంద్రం వద్ద హైదరాబాద్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఘర్షణకు దిగారు. ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు.

. సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాకలో డబ్బులు ఇవ్వలేదని కొంతమంది మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మర్రిగూడెం గ్రామంలో డబ్బులివ్వలేదని కొందరు మధ్యాహ్నం వరకూ పోలింగ్‌లో పాల్గొనలేదు. ఆపై వెళ్లినట్లు సమాచారం. బోటిమీదితండాలో డబ్బులు ఇవ్వలేదంటూ నాయకులతో వాగ్వాదానికి దిగారు.

. చండూరు మండలంలోని కొండాపురం గ్రామంలోని 178వ బూత్‌లో మధ్యాహ్నం ఈవీఎం మొరాయించడంతో రెండున్నర గంటలు ఓటర్లు వేచి చూడాల్సి వచ్చింది. చండూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్ వద్ద వస్తున్న ఓ మహిళ కాలు ప్రధాన గేట్ వద్ద ఇనుప పైపుల గ్రిల్స్‌లో చిక్కుకుంది.

గట్టుప్పల మండలంలోని అంతంపేట, సోమరాజుగూడ గ్రామాల్లోని ఎనిమిది కుటుంబాలకు చెందిన 15మంది ఓటర్లు ఆందోళన నిర్వహించారు. తమకు ఓటుకు రూ.3వేలతో పాటు బస్‌చార్జీలు ఇప్పిస్తామని చెప్పి నాయకులు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. బొంబాయిలో పనిచేసుకుంటూ నాయకులను నమ్మి వచ్చామని టీఆర్ఎస్ నాయకులపై పలువురు ఓటర్లు మండిపడ్డారు.

మునుగోడు, రూరల్ మండలం కొంపల్లి, కిష్టాపురం గ్రామాల్లో 145, 138 పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించాయి. దీంతో కొంపల్లిలో రెండున్నర గంటలు, కిష్టాపురంలో కొద్దిసేపు పోలింగ్ పోలింగ్ నిలిచింది. మండల కేంద్రంలోని హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో పోలీసులు పార్టీల నేతల ప్రచారాలను పట్టించుకోలేదు.

# ఫాంహౌస్ ఫైల్స్ సీబీఐ, ఈడీకి పంపినం

కోసం ఆ వీడియోని కుదించడం జరిగింది. ఆ వీడియోలో వాళ్లు ప్రస్తావించిన పేర్లు దేశంలోని పెద్ద నేతలవి. ఇప్పటికే మేం 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టాం, ఇంకో 4 రాష్ట్రాల్లో కూలగొడుతున్నాం అని చెప్పారు. తెలంగాణలో కూలగొడతాం, ఆ తర్వాత ఢిల్లీ వంతు... ఢిల్లీలో ఇప్పటికే బేరాలు అయిపోయాయి... ఆ తర్వాత ఆంధ్రలో వెంటనే కూలగొడతాం, అది ముగిశాక మా టార్గెట్ రాజస్థాన్... అక్కడ కూడా కూలగొడతాం. ఇప్పటికే రాజస్థాన్ లో 21 మంది ఎమ్మెల్యేలు వచ్చేశారు... అంటూ ఆ వీడియోలోని వ్యక్తులు చెబుతున్నారు. ఏంటిది... దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? ఇతర రాష్ట్రాల్లోని వారు దీన్ని మౌనంగా భరించారేమో కానీ, ఇది తెలంగాణ... మా శాసనసభ్యులు వీరోచితంగా దీన్ని బయటపెట్టారు. ఈ రాక్షసుల కుట్రను బద్దలు కొట్టాలని భావించి పార్టీకి, ప్రభుత్వానికి సమాచారం అందించారు. ఆ ముఠాను ఇక్కడ పట్టుకున్నాం కాబట్టి, ఈ వ్యవహారమంతా బయటికి వచ్చింది. ఇది నిన్న మొన్నా జరిగింది కాదు... అనేక రోజులుగా జరుగుతోంది. మా స్కానర్ లో ఉన్నారంటే మీకు వై కేటగిరీ భద్రత, ఇన్ కమ్ ట్యాక్స్ నుంచి రక్షణ.. అన్నీ మేమే చూసుకుంటాం అని వాళ్లు చెబుతున్నారు... ఆ చెప్పే వ్యక్తి ఎవరు మంత్రా, లేక ప్రధానమంత్రా? ఇన్ కమ్ ట్యాక్స్ ను మేమే చూసుకుంటాం, ఈడీని మేమే చూసుకుంటాం అని ఇంత నిర్భయంగా ఈ రాజ్యాంగేతర శక్తులు మాట్లాడుతున్నాయి. ఈ వీడియోలో చూస్తే మీరు ఇంకా ఆశ్చర్యపోతారు. ఈ ముఠా చిన్నది కాదు, 24 మంది ఉన్నాం అని వాళ్లు చెప్పడం మీరు చూస్తారు. ఒక్కొక్కరికి మూడు ఆధార్ కార్డులు, మూడేసి పాన్ కార్డులు, మూడేసి డ్రైవింగ్ లైసెన్సులు ఉన్నాయి. వీళ్లలో కేరళలో రాహుల్ గాంధీపై పోటీ చేసిన తుషార్ అనే బీజేపీ నేత కూడా ఉన్నాడు. నాడు తుషార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది అమిత్ షానే. ఈ కుట్రలో వేల కోట్ల రూపాయలు ఉన్నాయి. వీళ్లకు ఇన్నేసి ఆధార్ కార్డులు, పాన్ కార్డులు ఎలా వస్తున్నాయి? ఈ వీడియోలను అన్ని రాష్ట్రాల డీజీపీలకు కూడా పంపిస్తున్నాము. ఈ ముఠాలో స్వామీజీలు కూడా ఉన్నారు. ప్రభుత్వాలను కూలగొట్టడమే వాళ్ల పని. మధ్యప్రదేశ్ లో కూలగొట్టాం, కర్ణాటకలో కూలగొట్టాం అని, కర్ణాటకలో ఎమ్మెల్యేలకు కూలీల వేషం వేసి ఎలా ట్రాక్టర్లలో తీసుకెళ్లారో కూడా వాళ్లు చెప్పడాన్ని ఈ వీడియోలో చూస్తారు. దేశంలో ఏమైనా చేయగలమన్న దురహంకారంతో మాట్లాడారు. ఇవన్నీ నేను న్యాయమూర్తులకు కూడా పంపించాను. దేశంలో ఇంకెవరూ మౌనంగా ఉండరాని పరిస్థితి ఇది. ఈ విశృంఖల వ్యవస్థను అరికట్టకపోతే దేశంలో అందరికీ ప్రమాదకరమే" అని పేర్కొన్నారు.

ఈ వీడియోకు సంబంధించిన పెన్ డ్రైవ్ లను మీడియా ప్రతినిధులందరికీ ఇస్తామని కేసీఆర్ వెల్లడించారు. ఈ ఫుటేజీ దేశం అంతా పంపిస్తున్నామని, ఇది ప్రపంచానికి అంతటికీ తెలియాలని పేర్కొన్నారు. అనంతరం ఆ వీడియోలను మీడియా ప్రతినిధులకు ప్రదర్శించారు.

## పోలింగ్ రోజూ మునుగోడులో కేఏ పాల్ హంగామా

మునుగోడు ఉప ఎన్నికలో అధికార టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతుంటే ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ మాత్రం తన హావభావాలతో అందరినీ నవ్విస్తున్నారు. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాల్ తనదైన శైలిలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో తాను ఘన విజయం సాధిస్తానని చెబుతూ వస్తున్నారు. పోలింగ్ రోజు కూడా ఆయన హంగామా చేస్తున్నారు. ఈ రోజు ఉదయం నుంచి ఆయన ఒక్కరే ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో ఓ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించిన వెంటనే ఆయన పరుగెత్తుకుంటూ బయటకు వెళ్లిపోవడం కనిపించింది. ఈ ఎన్నికల్లో పాల్ కు ఎన్నికల సంఘం ఉంగరం గుర్తు కేటాయించింది. పాల్ తన చేతి వేళ్లకు ఉంగరాలు పెట్టుకొని పోలింగ్ బూత్ లను పరిశీలిస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఓ మీడియా ప్రతినిధి పాల్ ను ప్రశ్నించారు. 'మీది ఉంగరం గుర్తు. చేతికి ఇన్ని ఉంగరాలు ధరించి పోలింగ్ బూత్ లోకి వచ్చారు. ఇది ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్టే కదా?' అని ప్రశ్నించారు. దీనికి పాల్ దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. 'టీఆర్ ఎస్ వాళ్లది కారు గుర్తు. ఆ పార్టీ నాయకులు బయట ముప్పై వేల మంది ముప్పై వేల కార్లలో తిరుగుతున్నారు? వాళ్లు కార్లలో రాకుండా సైకిల్ మీద వస్తారా?' అంటూ పాల్ ఎదురు ప్రశ్నించారు.

# గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం వహించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం

- విద్యార్థుల విజ్ఞప్తి మేరకు గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మాజీ మల్ రెడ్డి రంగారెడ్డి
- అసాంఘిక సంఘటనలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్
- స్థానిక ఎమ్మెల్యే అధికారుల ప్రోత్సాహం వల్లే సంఘటనలను దాచిపెడుతున్నారని ఆగ్రహం
- స్పందించని పక్షంలో త్వరలో పెద్ద ఎత్తున ధర్నాలు



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో వరుసగా చోటుచేసుకున్న సంఘటనలపై కళాశాల విద్యార్థులు స్థానిక నాయకులతో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకురావడంతో గురువారం ఉదయం స్థానిక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మరియు సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం శ్రేణులతో కలిసి కళాశాలలో సందర్శించడం జరిగింది.మొన్న అధిక ఫీజులపై విద్యార్థుల ఆందోళన..నిన్న విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై జరిగిన సంఘటన వివరాలను కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం వహించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ%"%ఇట్టి కళాశాల యాజమాన్యం అధిక ఫీజుల పేరుతో విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. ప్రతిరోజు గురునానక్ కళాశాల కి సంబంధించి అనేక సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. నిన్న జరిగిన సంఘటనపై స్థానిక పోలీసు అధికారులు మరియు యాజమాన్యం విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.ఇట్టి కళాశాలకు స్థానిక అధికార యంత్రాంగం..స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారుల ప్రోత్సాహం వల్లే సంఘటనలను దాచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి తెరాస ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని..పేద విద్యార్థులు చదువుకొనలేక డొనేషన్లు కట్టలేక ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు.ఇట్టి సంఘటనలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని లేనిపక్షంలో త్వరలో పెద్ద ఎత్తున విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం కౌన్సిలర్స్ ఈర్లపల్లి సునీత వెంకట్ రెడ్డి,ఆకుల మమత ఆనంద్,పంది శంకరయ్య,నరాల విశాల సాగర్,మోహన్ నాయక్,యాచారం వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,కొండ్రు ప్రవీణ్ కుమార్,ప్రశాంత్ కుమార్,పెద్దిగారి శ్రీకాంత్,సొప్పరి రవికుమార్,బి నందకిషోర్,ఇమ్రాన్, సికిందర్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి తృతీయ వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

- కె వై సి ఎస్ మేడ్చల్ జిల్లా నాయకులు జంగిడి శ్రీనివాస్ కురుమ



కురుమ యువ చైతన్య సమితి తృతీయ వార్షికోత్సవ సభను ఈనెల 8 న మేడ్చల్ జిల్లా రాంపల్లి లోని పులిపెల్లి బాలయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు.కురుమల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తూ ఆపదలో ఉన్న కురుమలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న కురుమ యువ చైతన్య సమితిని ప్రతి ఒక్కరూ ఆదరించాలని,అలాగే మూడో వార్షికోత్సవ సభకు రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున కురుమలు కె వై సి ఎస్ నాయకులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మాల మహానాడు అధ్యక్ష ఎన్నికలు బహిష్కరణ .

- ఓటింగ్ విధానం అమలు చేయాలని నిరసన.



గూడూరు మండల కేంద్రంలోని జరిగిన మాల మహానాడు అధ్యక్ష ఎన్నికలలో పాల్గొన్న ఉత్సాహవంతులను కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం తమ రాజకీయ బలం కోసం ఒక సైడు మాత్రమే బలోపేతం చేశారు. ఈ యొక్క ఎన్నికలలో డ్రా సిస్టం గాని ఓటింగ్ విధానం గాని చెయ్యకుండా, ఒక పేరు మాత్రమే అధ్యక్షునిగా ఎన్నుకోవడం అందరినీ ఆశ్చర్యం కలిగించింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మరియు జిల్లా అధ్యక్షులు కూడా ఉండి ఒక సైడ్ ఎన్నికలు జరిపించడం, అక్కడికొచ్చిన మాల మహానాడు సభ్యులందరినీ ఆశ్చర్యం కలిగించింది. ఈ ఎన్నిక నచ్చని మాల మాహనాడు సభ్యులు కొందరు ఈ సభను తిరస్కరించారు. వారు మళ్ళీ కమిటీ చేయాల్సిందిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు కీ లేక పంపుతామని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కుల సంఘాలలో రాజకీయం చేయడంలో కొందరు వ్యక్తులు కీలక పాత్ర పోషిస్తున్నారని దీనిని నచ్చని మాల మహానాడు కొందరు వ్యక్తులు ఈ యొక్క సభను వాకౌట్ చేసినట్లు నాగేల్లి. శ్రీను, నాగేల్లి. వెంకన్న, నీలం.సతీష్ నిరసన లో తెలిపారు. ఈ యొక్క నిరసనలో కార్యక్రమంలో గూడూరు మండల మాల మహానాడు సభ్యులైనటువంటి నాగేల్లి శీను , ఓస రమేష్, నీలం సతీష్ ,నీలం వెంకన్న , కురింద సంజీవ, నాగేల్లి చిన్న వెంకన్న, కురింద భరత్, నాగేల్లి అఖిల్ చదవాల.వెంకన్న, నాగేల్లి వంశీకృష్ణ, నీలం వినయ్ యూత్ సభ్యులు సాయి, వెంకటరాంనర్సయ్య, బిక్షపతి, కమలాకర్, కరుణాకర్, వెంకన్న,బన్నీ అదే విధంగా ఇతర గ్రామాల నుంచి వచ్చిన మాల మహానాడు సభ్యులు కూడా దీనికి నిరసన తెలిపారు.

## డోర్నకల్ లో వీధి కుక్కలకు చికిత్స



డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో పశు వైద్య, మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం చర్మవ్యాధులతో ఉన్న 30 వీధి కుక్కలకు పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ చికిత్స అందించారు. సులేమాన్, కమల్ పాషా,మణి, మహబూబాబాద్ సిబ్బంది ఉన్నారు

## దశదిన కర్మకు హాజరైన డి.ఎస్ రవిచంద్ర



డోర్నకల్ మునిసిపాలిటీ కేంద్రంలోని టిఆర్ఎస్ నాయకులు ఫోకల శేఖర్, ఇటివలే అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం ఆయన దశదిన కర్మకు డోర్నకల్ యువనేత డిఎస్ చమచంద్ర నాయక్, హాజరయ్యారు. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు.వారి వెంట మండల అధ్యక్షుడు నున్న రమణ, మున్సిపల్ చైర్మన్ వంకుడుత్ వీరన్న,వైస్ చైర్మన్ కోటిలింగం, పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్ , సురేందర్ జైన్, పోటు జనార్ధన్, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## సమస్థ మానవాళి సమానత్వం కమ్యూనిస్టు లక్ష్యం

MCPI(U ) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి




MCPI(U ) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 3,4 తేదీలలో రెండు రోజుల పాటు మియాపూర్,ముజాఫర్ అహ్మద్ నగర్ లో సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా మొదటి రోజు శిక్షణ తరగతుల కు హాజరు అయినా MCPI(U ) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..ప్రస్తుత దోపిడీ,పెట్టుబడి దారీ వ్యవస్థ ను నిర్మూలించి దీని స్థానంలో సమస్థ మానవాళి సమానత్వం సాడించేదే కమ్యూనిస్టు లక్ష్యం మని అనారు.దేశంలో సామ్రాజ్యవాద అండతో పెట్టుబడి దారీ వ్యవస్థ బలపడిందనీ,పెట్టుబడి దారుల వారి ఆర్థిక విధానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయని, ప్రభుత్వాల అనాలోచిత పానాలల వలన నేడు ప్రజలు హక్కులు కోల్పోతున్నారని అన్నారు. ధరల భారాలు పెరుగుతున్నాయి. విద్యా,వైద్యం, కూడు,గూడు సామాన్యులకు అందుబాటులో లేని వ్యవస్థ కొనసాగుతున్నదని ఆరోపించారు. పెట్టుబడి దారీ వ్యవస్థ కు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని,సమస్త ప్రజలు సమానంగా ఉండే వ్యవస్త ను సాధించే కమ్యూనిస్టు లక్ష్యయాన్ని బలపర్చలని పిలుపునిచ్చినారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులలో మొదటి రోజు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతం నుండి MCPI(U ) సభ్యులు హాజరు అయినారు..

## విశ్రాంత పోలీస్ జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన భవన ప్రారంభం

ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా విశ్రాంత పోలీస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం యొక్క నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఒక్కసారి పోలీస్ యూనిఫామ్ వేసుకుంటే వారు బ్రతికున్నని రోజులు సమాజంలో ఎంతో బాధ్యతగా మేలుగుతారని చీఫ్ విప్ అన్నారు.రిటైర్డ్ పోలీసుల సంక్షేమం పట్ల,ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు.. అంతే కాకుండా మీ కుటుంబానికి ప్రభుత్వంతో పాటు,పోలీసు వ్యవస్థ మొత్తం అండగా ఉంటుందన్నారు.మీ విలువైన సేవలను సమాజం మరువలేదన్నారు. ఇప్పుడున్న విశ్రాంత పోలిస్ ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని సహకార సంఘంగా నమోదు చేసుకుని మీ సంఘ పురోభివృద్ధి పాటుపడాలని కోరారు. ఆ సహకార సంఘానికి తన వంతుగా ఆయన జీతం నుండి 1,16,000 రూపాయల గౌరవ అధ్యక్షునిగా అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్, పోలీస్ కమిషనర్ డా తరుణ్ జోషి,గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ మరియు సంక్షేమ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ.....వంట గ్యాసు ధరను పెంచిన కేంద్ర సర్కారుకు ఓటు ద్వారా సరైన బుద్ధి చెప్పాలని రామన్న ఇచ్చిన పిలుపుకు నిబద్ధతగా ఆచరించి చూపిన మునుగోడు ఆడబిడ్డలు కారు గుర్తుకు ఓటు వేశారు అని ఆయన తెలిపారు.దాదాపు 40 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు,టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి మరియు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కారు గుర్తుకు ఓటు వేసిన ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వృత్తి ఉపాధ్యాయ ప్రవృత్తి సేవ చేసి మానవత్వం చాటుకుంటున్న వాంకుడోత్ హాథిరామ్ నాయక్




ఈరోజు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాథిరాం నాయక్ మరియు వారి బృందం భద్రాద్రి కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో యాచకులకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు LVBM రత్నాకర్ గారు మరియు t,tewa రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాంజీ నాయక్ గారు కోటేష్ తదితరులు పాల్గొన్నారు

## బిల్లుడు తండా గ్రామానికి చెందిన రైతు ఆత్మహత్యాయత్నం బానోత్ శారద




మండలంలోని బిల్లుడు తండా గ్రామ పంచాయతీకి చెందిన అదే గ్రామానికి చెందిన బానోత్ పద్మ వైఫ్ ఆఫ్ చిన్న అప్పుల బాధతో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం కొత్తగూడెం తరలించారు మెరుగైన వైద్యం కోసం డాక్టర్ నాగరాజ్ తో మాట్లాడి ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ చేయడం జరిగింది. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ గారి తో మాట్లాడిన హాథిరాం నాయక్ మరియు ఎంపీటీసీ శంకర్ నాయక్ మరియు బి రామ్జి నాయక్ గారు డాక్టర్ గారితో మాట్లాడి వాళ్ళ ఆర్థిక పరిస్థితి గురించి డాక్టర్ గారితో మాట్లాడి మెడికల్ చార్జీలు తప్ప వేరే మెయింటెనెన్స్ చార్జీలు ఏమి తీసుకోనని డాక్టర్ గారు హామీ ఇవ్వడం జరిగింది

## పాషా బాయ్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



యాచారం మండలంలో పాషా భాయ్ రియల్ ఎస్టేట్ ఆఫీసు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాషా బాయ్ నూతన రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవం యాచారం హెడ్ క్వార్టర్ లో మాజీ శాసనసభ్యులు ఇబ్రహీంపట్నం మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ నెంబర్ యువ నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి, యాచారం మండలం వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్ ,మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ యాదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల సంపత్ ,మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల సుధాకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి,మోటే శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్ , ఫాజిల్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం.



గూడూరు మండల అయోధ్యపురం గ్రామం లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం మరియు పశు వులలో ఉచిత ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుగులోత్ తులసిరామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది,ముఖ్య అతిథిగా ఈ.దేవేందర్ రావు, డి ఎల్ డి ఏ ఈసీ మెంబర్ నర్సంపేట హాజరై రైతులు తమ పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించి మేలుజాతి దూడలను పొందాలన్నారు, స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ రాము వైద్యసేవలు అందించారు.ఈ కార్యక్రమంలో జె వి వో శోభారాణి ,పరచూరి నరేంద్ర ,గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండీ. జహంగీర్ గారు , గోపాలమిత్రలు బీ.సుధాకర్,ఏ.వెంకన్న,ఏ.రమేష్,ఏ.భాస్కర్, విజయడైరీ, పాషా,రాజ్ కుమార్, పశు వైద్య సిబ్బంది,గ్రామస్తులు,స్థానిక రైతులు పాలుగోని పశు వైద్య శిబిరం విజయవంతం చెయ్యడం జరిగింది.

## విశ్రాంత పోలీస్ జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన భవన ప్రారంభం

● ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా విశ్రాంత పోలీస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం యొక్క నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ఒక్కసారి పోలీస్ యూనిఫామ్ వేసుకుంటే వారు బ్రతికున్నని రోజులు సమాజంలో ఎంతో బాధ్యతగా మేలుగుతారని చీఫ్ విప్ అన్నారు.రిటైర్డ్ పోలీసుల సంక్షేమం పట్ల,ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు.. అంతే కాకుండా మీ కుటుంబానికి ప్రభుత్వంతో పాటు,పోలీసు వ్యవస్థ మొత్తం అండగా ఉంటుందన్నారు.మీ విలువైన సేవలను సమాజం మరువలేదన్నారు. ఇప్పుడున్న విశ్రాంత పోలీస్ ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని సహకార సంఘంగా నమోదు చేసుకుని మీ సంఘ పురోభివృద్ధి పాటుపడాలని కోరారు. ఆ సహకార సంఘానికి తన వంతుగా ఆయన జీతం నుండి 1,16,000 రూపాయల గౌరవ అధ్యక్షునిగా అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్, పోలీస్ కమిషనర్ డా తరుణ్ జోషి,గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ మరియు సంక్షేమ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురునానక్ కాలేజీలో ఆత్మహత్యాయత్నం చేసినా విద్యార్థిని పరామర్శించిన

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ కాలేజీ యజమాన్యం వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసుకున్న బీటెక్ విద్యార్థి వంశీ పటేల్ ని నగరంలోని ఓమ్ని హాస్పిటల్లో పరామర్శించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి ఓదార్చారు. హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ జైపాల్ రెడ్డితో మాట్లాడి ఉన్నత వైద్యం అందించాలని కోరారు. విద్యార్థులు ఎవరు కూడా క్షణకావేశాలకు లోనై ఇలాంటి నిర్ణయాలు తీసుకుని కుటుంబాలకు మీ భవిష్యత్తుకు తీరని అన్యాయం చేయొద్దని సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏ కళాశాలలో నైనా విద్యార్థులకు యజమాన్యం వేధింపులుగాని ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. కళాశాలలో బోధన విధానంలో హాస్టల్ వసతులలో క్యాంటిన్లలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఎల్లప్పుడు విద్యార్థులకు ఒక విద్యావంతునిగా నా సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ప్రాణం పోసిన గడల

● రిత్విక్ హార్ట్ సర్జరీ కి అండగా నిలిచిన డా.జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్

చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాస రావు

కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన మూడున్నరేళ్ల బాలుడు కోళ్ల రిత్విక్ హార్ట్ సర్జరీకి డా.జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ బాసటగా నిలిచింది. రేగళ్ల గ్రామానికి చెందిన కోళ్ల నవీన్ కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు పేద కుటుంబానికి చెందిన నవీన్ కొడుకు రిత్విక్ ఏడాది కాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నాడు. రెండు నెలల క్రితం పాల్వంచ పట్టణంలో డా.జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో మూడున్నరేళ్ల రిత్విక్ కు చేసిన వైద్య పరీక్షల్లో



గుండెలో రంధ్రం ఉన్నట్లు నిర్ధారించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రిత్విక్ కు ఖరీదైన కార్పొరేట్ వైద్య చికిత్స అవసరం కావడం తో డా.జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గడల శ్రీనివాస రావు మానవత్వంతో స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారి రిత్విక్ ను మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. రిత్విక్ గుండెలో రంధ్రం ఉన్న విషయాన్ని నిర్ధారించిన ఉన్నత స్థాయి వైద్య నిపుణుల బృందం అధునాతన టెక్నాలజీ తో కూడిన ఖరీదైన శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించారు. చిన్నారి రిత్విక్ హైద్రాబాద్ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరినప్పటి నుండి సంపూర్ణ ఆరోగ్యంతో గురువారం డిశ్చార్ అయ్యే వరకూ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాస రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రిత్విక్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కార్పొరేట్ వైద్యం సకాలంలో అందేవిధంగా చర్యలు తీసుకున్నారు. గురువారం హైద్రాబాద్ కార్పొరేట్ ఆస్పత్రి నుండి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయిన చిన్నారి రిత్విక్ కుటుంబం తిరిగి క్షేమంగా కొత్తగూడెం చేరే వరకు ట్రస్ట్ సభ్యులు అనునిత్యం మార్గనిర్దేశనం చేసారు. పేద కుటుంబానికి చెందిన తమ కుమారుడికి ఖరీదైన వైద్య సేవలు అందించి కంటికి రెప్పలా చూసుకుని మరోసారి మానవత్వం చాటిన డాక్టర్ గడల శ్రీనివాస రావుకు రిత్విక్ తండ్రి కోళ్ల నవీన్ ఇతర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒంటరైన అమ్మను... కోడుకులుగా అక్కున చేర్చుకున్న పోలీసులు



ఆస్తిని చేజిక్కించుకోని చివరకు తల్లిని రోడ్డు మీ ఒంటరిగా వదిలేసిన మాతృమూర్తికి ఎల్కతుర్తి పోలీసులు కోడుకులుగా అండగా నిలిచిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ వృద్ధురాలి పేరు గొర్రె మార్త. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ స్వస్థలం. ఏడాది కాలంగా ఆ ఊరిలోని బస్సు షెల్టర్లోనే తలదాచుకుంటున్నారు. క్రితం భర్త పోచయ్య చనిపోయాక ఒంటరైన ఆమె.. తన యోగక్షేమాలు చూసుకుంటుందని భావించి ఇంటిని, ఉన్న ఒకటిన్నర ఎకరం పొలాన్ని ఒక్కగానొక్క కూతురికి ఇచ్చేశారు. కాజీపేటలో నివాసం ఉంటున్న కుమార్తె.. తల్లి ఇచ్చిన ఇంటిని విక్రయించుకున్నారు. తర్వాతమార్తను వృద్ధాశ్రమంలో చేర్పించి అటువైపు కన్నెత్తి చూడలేదు. నెలనెలా డబ్బు ఇవ్వనిదే వృద్ధురాలిని చూడలేమంటూ నిర్వాహకులు తిరిగి ఆమెను సొంతూరికి పంపారు. సొంతూ రులో ఇల్లు లేక, కుమార్తె ఆదరించక,, బస్సు షెల్టర్ ఇలా లో ఉంటున్నారు. సర్కారు ఇచ్చే రూ. 2 వేల ఫించనే తనకు ఆధారమని కన్నీటి పర్యంతమవుతున్నట్లుగా వివిధ సామాజిక మాద్యమాల్లో ప్రచారం కావడం స్పందించిన ఎల్కతుర్తి పోలీసులు కాజీపేట్ ఏసిపి శ్రీనివాస్ ఈ రోజు ఉదయం ఒంటరైన వృద్ధమహిళ వద్దకు వెళ్ళి పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు నీకు కోడుకు గా మేమువున్నామంటు పోలీస్ వృద్ధ మహిళకు పోలీసులందరు చందాలుగా వేసికోని జమచేసిన 20 వేల రూపాయల నగదుతో పాటు సదరు వృద్ధమహిళకు బట్టలు, నిత్యవసర వస్తువులను అందజేసారు. దీనితో మా బాధ్యత తీరిపోదని భావించిన పోలీసులు ఆమె నివాసం వుండేందుకు ఆమె స్వగ్రామంలోనే పుష్పాలీల అనే మహిళకు చెందిన భూమిలో ఇంటి నిర్మాణంకు మనసున్న పోలీసులు భూమి పూజ కూడా చేసి నిర్మాణ పనులు కూడా పోలీసులు ప్రారంభించారు... ఇంటి నిర్మాణం కోసం అవసరమయిన వస్తువులను అందిస్తామని ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ రమేష్, ముల్కనూరు ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ మరియు స్థానిక విలేకర్లు ముందుకు వచ్చారు. కడుపున పుట్టిన పిల్లలే తల్లితండ్రులను పట్టించుకోని నేటి రోజుల్లో మేము వున్నాం అంటూ ఒంటరైన వృద్ధమహిళకు దేవుడు ఇచ్చిన కోడుకులగా మారిన పోలీసుల తీరు పట్ల గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి శ్రీనివాస్ ఎల్కతర్తి సర్కిల్ శ్రీనివాస్, ఎస్.ఐ పరమేశ్వర్, గ్రామ సర్పంచ రమాదేవి రమేశ్ తో పాటు స్థానిక పోలీసులు, మీడియా మరియు గ్రామస్తులు పాల్గోన్నారు.మానవత్వం మరిచిన కూతురు.. అక్కున చేర్చుకున్న పోలీసులు... ఎల్కతుర్తి.. కనిపె%శీ%చి పెద్ద చేసి ,పెళ్లి చేసి అత్తగారింటికి పంపిన కన్న కూతురు, ఇంటి నుండి వెలగొట్టడంతో, ఇందిరా నగర్ బస్టాండ్ లో కాలం వెలదీస్తున్న వృద్ధురాలికి పోలీసులే, తోడబుట్టిన వాళ్లయ్యారు. వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా బస్టాండ్ లో కాలం గడుపుతున్న వృద్ధురాలిని గమనించిన కాజీపేట ఏసిపి శ్రీనివాస్, విషయం తెలుసుకొని సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. ఎల్కతుర్తి సీఐఎస్ శ్రీనివాస్, ఎస్సై జక్కుల పరమేష్, తన సిబ్బందితో కలిసి వెళ్లి ఇందిరానగర్ బస్టాండ్ లో ఉన్న వృద్ధురాలు గొర్రె మార్తా 70 సంవత్సరాలు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలములోని దామర గ్రామానికి చెందిన గొర్రె మార్తా, తన చిన్నతనంలో హనుమకొండ జిల్లా, నదికుడా మండలంలోని, ముస్తాలపల్లికి చెందిన రాజమల్లుకు, రెండవ భార్యగా తన తల్లిదండ్రులు వివాహం చేశారు. రాజమల్లుకు మొదటి భార్య పుట్టింటికి వెళ్లడంతో, మార్తను ఇచ్చి వివాహం చేశారు. ఈ క్రమంలో మార్తకు కుమార్తె కమల జన్మించింది. ఇది తెలుసుకున్న మొదటి భార్య మళ్ళీ కాపురాని రావడంతో మార్త తల్లిదండ్రులు దామరకు తీసుకువచ్చారు. తర్వాత క్రమంలో దామర గ్రామానికి చెందిన గొర్రె పోషాలుతో మార్తకు వివాహం జరిపించారు. కూతురు కమల పెద్దది అయిన తర్వాత, కాజీపేట చెందిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. కూతురు కమల తన తల్లికి ఉండబడిన, రెండు ఎకరాల భూమిని, ఉంటున్న ఇల్లుని అమ్ముకొని వెళ్ళిపోయారు. కొన్ని రోజులు తల్లిని పోషించి, ఇంటి నుండి వెళ్లగొట్టిందని ఆమె తెలిపారు. అనంతరం ఆమె ఇరుగుపొరుగు ఇండ్లలో ఉంటూ, చివరకు ఇంద్రనగర్ బస్టాండ్ కు చేరింది. గత కొన్ని రోజులుగా చలికి, వానకు అన్నిటికి తట్టుకుంటూ, తన నివాసం బస్టాండ్ అయింది. దీన్ని గమనించిన ఎసిపి శ్రీనివాస్, గురువారం ఆమే దగ్గరికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని, ఇంటి పక్కనే ఉన్న సుంకనపల్లి పుష్పలీల అనే మహిళ తన స్థలములో ఉండడానికి అనుమతి ఇవ్వడంతో, ఏసీపి శ్రీనివాస్ అక్కడికక్కడే అందరిని కలుపుకొని, రూము నిర్మించడానికి కావలసిన ఏర్పాట్లను చేశారు. తానే స్వయంగా సుతారికి ఐదువేల రూపాయలు బయానగా ఇచ్చారు. సిఐ ఎస్ శ్రీనివాస్ ఎస్ఐ జక్కుల పరమేష్ పదివేల రూపాయల నగదు తో పాటు ఇసుక ,కంకర, సంబంధిత మెటీరియల్ను అందజేస్తామన్నారు. అదేవిధంగా ఏసీపి సూచన మేరకు ధర్మసాగర్ సిఐ ఒ౦ టేరు రమేష్, రూముకు సంబంధించిన రేకులు పైపులు అందజేస్తామన్నారు. అదేవిధంగా ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్, రూమ్ కి సంబంధించిన దర్వాజా తలుపులు కిటికీలు అందజేస్తున్నారు. సర్పంచ్ కడారి రమ ప్రసాద్, ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్,లు 30 బస్తాల సిమెంటును అందిస్తామని మాటిచ్చారు. అదేవిధంగా పాత్రికేయ మిత్రులు, రూముకు సరిపడా ఎలక్ట్రికల్ సామాన్, ఫ్యాను అందజేస్తామన్నారు. ఏసీపీ చొరవతో ,బాలవికాస సంస్థ వారు 30 వేల తో బాత్రూం , మరుగుదొడ్డి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. 15 రోజులపాటు అక్కడే ఉండి రూము పూర్తయ్యే వరకు, పర్యవేక్షించాలని సీఐ ఎస్ ఐ ఆదేశించారు. ప్రత్యేక%శీ%గా కానిస్టేబుల్ రాజుకు పనిని అప్పగించారు. ఏదేమైనా మంచి కార్యక్రమం చేపట్టిన పోలీసులను మండల ప్రజలతో పాటు, రాజకీయ నాయకులు సైతం అభినందించారు. అనంతరం ఎసిబి వృద్ధురాలికి 25 కిలోల బియ్యం దుప్పట్లు చీరలు నిత్యావసర సరుకులను అందజేశారు. తానే స్వయంగా రూము నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన కాలనీవాసులు



ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న రీజిస్ట్రేషన్, యు.ఎల్.సి సమస్యలను

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషి వల్లే పరిష్కారానికి నోచుకుందని పలువురు టీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న రీజిస్ట్రేషన్, యు.ఎల్.సి సమస్యలను పరిష్కరించినందుకు జనార్దన్ రెడ్డి నగర్ కాలనీకి చెందిన కాలనీవాసులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజల కష్టాలు తీరాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మహమ్మద్ జంగీర్, కాలనీవాసులు శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ శర్మ, వెంకట్ రెడ్డి, నేపాల్ రెడ్డి, అమృత రెడ్డి, భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంబపూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో.



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కంబపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం నాడు, పిట్లం మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, తో గ్రామ సర్పంచ్ కవితా పాటిల్, కలిసి సందర్శించారు. అనంతరం వారు పాఠశాల రికార్డులు పరిశీలించి రికార్డులన్నీ అప్డేట్ గా ఉండాలని మరియు రోజు తప్పనిసరిగా బయోమెట్రిక్ తీసుకోవాలని పిల్లలకు మధ్యాహ్న భోజనం పౌష్టికంగా ఉండే విధంగా మెనూ ప్రకారం పెట్టాలని వారు సూచించారు. అదేవిధంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు మరియు పాఠశాలలో టాయిలెట్ రూమ్ లు మంచినీటి సౌకర్యం పరిశీలించారు. అనంతరం పాఠశాలలో బోర్ బావి వద్ద పరిశుభ్రంగా ఉంచాలని నీరు వృధా అవ్వకుండా ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని స్థల పరిశీలన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో అన్ని విధాలుగా సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో శివకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ తుకారం, గ్రామ కార్యదర్శి తుకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపసర్పంచ్ సాయిగౌండ, భూమవ్వ, వార్డు సభ్యులు రమాదేవి, రాధిక, కేశయ్య, సాయిలు, మరియు గ్రామ పెద్దలు రాజు పటేల్, రమేష్ పటేల్, చంద్రయ్య, స్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా కాజిపేట్ ఆర్వోబికి సమాంతరంగా నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి,పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బ్రిడ్జ్ పనులను పూర్తి చేసి మనుగడలోకి వీలైనంత త్వరగా తీసుకురావాలన్నారు. ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్, మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య, బిషప్ ఉడుముల బాల,గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్,కార్పొరేటర్లు నర్సింగ్ రావు,మానస రాంప్రసాద్, రాములు,రైల్వే, ఆర్ అండ్ బి,మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

● గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
● మల్కిజ్ గూడ గ్రామ సర్పంచ్ చీర యాదమ్మ

యాచారం మం డలంలోని మల్కిజ్ గూడ గ్రామంలో 2 వ వార్డులో మండల పరిషత్ నిధుల నుండి 3 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను ఎంపీపీ సుకన్య తో కలసి గ్రామ సర్పంచ్ చీర యాదమ్మ, తో కలిసి ప్రారంభించారు. ఆనంతరం గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అలాగే గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలంతా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేరంగుల శారదా ఉప సర్పంచ్ పల్లపు నరేష్,వార్డు సభ్యులు ఆలంపల్లి జ్యోతి బోడ అనుసయా,నాగిళ్ళ దవలయ్య కొలం అనంతరెడ్డి,వరికుప్పల సాయిబాబా,కో ఆప్షన్ మెంబెర్ గౌరారం వెంకట్ రెడ్డి,ఎంపీడీఓ విజయలక్ష్మి మరియు గ్రామ సెక్రటరీ వరలక్ష్మి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com